క్లుప్తంగా

రాజ్యాంగ రక్షణ దినంగా ప్రకటించాలి


మాట్లాడుతున్న మునెయ్య

కడప వైఎస్ఆర్ సర్కిల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని రాజ్యాంగ పరిరక్షణ దినంగా ప్రకటించాలని దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇమ్మానుయేల్, మునెయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని హోచిమన్ భవన్‌లో విలేకరులతో శుక్రవారం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 5న నిర్వహించే బాబు జగ్జీవన్‌రాం జయంతి, 11న నిర్వహించే మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, 14న నిర్వహించే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ప్రభుత్వమే ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఏవీఆర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: బద్వేల్ పట్టణంలోని ఏవీఆర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో విద్యార్థినిపై అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన మరువకముందే ఇప్పుడు ఏవీఆర్ స్కూల్లో కంప్యూటర్ ఆపరేటర్ అసభ్య ప్రవర్తన వెలుగు చూడడం దారుణమన్నారు. విద్యార్థినులపై లైంగిక దాడికి పాల్పడే ఉపాధ్యాయులను తొలగించాలని, మరోమారు ఇలాంటి సంఘటన జరగకుండా స్కూలు గుర్తింపు రద్దు చేయాలని కోరారు. కంప్యూటర్ ఆపరేటర్‌ను అరెస్టు చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు. విజయ్, వంశీ పాల్గొన్నారు.

అరటిపంట పరిశీలన


రైతుతో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి సుభాషిణి

కడప అగ్రికల్చర్: జిల్లాలో ఈదురు గాలులతో కూడి వర్షం కురవడంతో సికె.దిన్నె మండలంలోని పలు గ్రామాల్లో చేతికొచ్చిన అరటి పంట నేల వాలింది. అరటి గెలులు కింద ప రైతులకు తీరని నష్టం వాటిల్లింది. బుగ్గలపల్లి గ్రామంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి సుభాషిణి, టెక్నికల్ హెచ్‌ఓ జ్యోతిర్మయి, వీఆర్‌ఓ లక్ష్మీకాంతమ్మ, వీహెచ్‌ఓ శిల్ప పరిశీలించి రైతులతో మాట్లాడారు. మరో ఇరవై రోజుల్లో అరటి గెలలు కోతకు వస్తాయని ఆశపడిన తాము పంట నష్టంతో అప్పులపాలయ్యామని రైతులు వారికి తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని అధికారులు తెలిపారు.

సేంద్రియ సాగుపై అవగాహన


కషాయం తయారు చేస్తున్న విద్యార్థులు

కడప అగ్రికల్చర్: గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా కడప నగర శివారులోని తాడిగొట్ల గ్రామ రైతులకు తిరుపతి వ్యవసాయ విశ్వ విద్యాలయ విద్యార్థులు సేంద్రియ సాగుపై అవగాహన కల్పించారు. జీవామృతం తయారీ, బోర్డో మిశ్రమం తయారీల గురించి చేసి చూపించారు. అలాగే విత్తనాల తడి, పాడి చికిత్స, వేపకర్ణాల కషాయం తయారీల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

కడప కార్పొరేషన్: సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శంకరాపురానికి చెందిన నూకనబోయిన శివయాదవ్ మిత్ర బృందం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కడప సబ్ జైల్ సమీపంలోని చౌడమ్మ వృద్ధాశ్రమంలో జరిగిన కార్యక్రమంలో మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంట ఆనంద్‌బాబు, శ్రీనివాసులు, అంబ్రా శంకర్ రెడ్డి, తిరుమలశెట్టి రఘురాం, పొన్నాల శివశంకర్, సుబ్బు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్టు

కడప అర్బన్: కడప నగరంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న ఎస్‌డీపీఐ పార్టీకి చెందిన మహమ్మద్ జాకీర్ హుసేన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సామాజిక మాధ్యమాల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టారనే అభియోగంపై పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా.. జడ్జి రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

చెప్పుకోలేని బాధ



మున్సిపల్ మైదానం వద్ద నిరుపయోగం



ఎల్‌ఐసీ సర్కిల్ వద్ద మరుగుదొడ్లకు తాళాలు



అక్కాయపల్లెలో...ఇలా

శౌచాలయం అనేది మహిళకు ఆత్మగౌరవంతో సమానం. పని నిమిత్తం వచ్చిన యువతులు, బాలికలకు కొన్ని ప్రదేశాల్లో మరుగుదొడ్లు కనిపించడం లేదు. మరిన్ని చోట్ల ఉన్నా.. అవి పనిచేయకపోవడం కనిపిస్తోంది. ‘స్వచ్ఛ కడప’ కార్యక్రమంలో భాగంగా నగర ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ స్టేడియం, అక్కాయపల్లె, ఎల్‌ఐసీ కూడలి వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మరుగుదొడ్లు నిర్మించారు. ఇది వరకూ లీజుకు తీసుకున్న వారి కాలపరిమితి ముగియడంతో ఇలా మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉంచారు. కాలపరిమితి ముగియకముందే టెండర్లు పిలవాల్సిన అధికారులు నెలలు గడుస్తున్నా దాని గూర్చి పట్టించుకోలేదు. పబ్లిక్ హెల్త్ అధికారులను అడిగితే టెండర్లు తమకు సంబంధం లేదు. నిర్వహణ మాత్రమే మాది అని చెబుతున్నారు. అధికారులు ఇలా ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేయడంతో నగర వాసులు బహిరంగ మల, మూత్ర విసర్జన చేస్తున్నారు.

– రమేష్ తీట్ల, సాక్షి ఫొటోగ్రాఫర్

ఉత్తమ డ్రైవర్లుగా పేరు తెచ్చుకోవాలి


సర్టిఫికెట్లు అందుకున్న డ్రైవర్లతో ప్రజా రవాణాధికారి గోపాల్‌రెడ్డి

కడప కోటిరెడ్డిసర్కిల్: ఏపీఎస్సార్టీసీకి చెందిన డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఉత్తమ డ్రైవర్లుగా రాణించి తమ వృత్తిలో పేరు తెచ్చుకోవాలని జిల్లా ప్రజా రవాణాధికారి పొలిమేర గోపాల్ రెడ్డి తెలిపారు. కడప నగరంలోని ఏపీఎస్సార్టీసీ ఆర్‌ఎం కార్యాలయంలోని ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ ట్రైనింగ్ స్కూల్‌లో 24వ బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే తాము 23 బ్యాచ్‌లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, తమ వద్ద శిక్షణ పూర్తి చేసుకున్న వారు ప్రస్తుతం దేశ విదేశాల్లోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఈ డిపో మేనేజర్ డిల్లీశ్వరరావు, జబ్బార్, తదితరులుపాల్గొన్నారు.

ప్రశాంత మనసుతో విధులు నిర్వర్తించాలి

డ్రైవర్లు ప్రశాంతమైన మనసుతో విధులు నిర్వర్తించాలని జిల్లా ప్రజా రవాణాధికారి పొలిమేర గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. కడప డీపీటీఓ కార్యాలయంలో ప్రమాదాలకు కారణమైన డ్రైవర్లకు శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థకు ప్రమాద రహిత సంస్థగా గుర్తింపు ఉందని, ఆ విషయాన్ని డ్రైవర్లు గుర్తించుకోవాలన్నారు. అనంతరం ఆర్‌ఎంతోపాటు ఆర్టీసీ అధికారి రామకృష్ణ సేఫ్టీ డ్రైవింగ్‌పై సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో 22 మంది డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతుల్లో సర్వీసు పరిగణలోకి తీసుకోవాలి

డీఈఓ కార్యాలయ ఏడీకి ఏపీటీఎఫ్ వినతి


ఏవో మునీర్ ఖాన్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

కడప ఎడ్యుకేషన్: ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో పనిచేసే తెలుగు, హిందీ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల సర్వీసు పరిగణలోకి తీసుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి శ్యామసుందర్‌రెడ్డి కోరారు. డీఈఓ కార్యాలయ సహాయ సంచాలకులు మునీర్ ఖాన్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ పొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని ఏడుగురు ఉపాధ్యాయులు హిందీ, తెలుగు స్కూల్ అసిస్టెంట్లుగా 2019లో పదోన్నతులు పొందారన్నారు. కొందరు ఉపాధ్యాయులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కోర్టు తీర్పు మేరకు పదోన్నతులు రద్దు చేసి తిరిగి 2024లో పదోన్నతులు కల్పించారన్నారు. అయితే 2019 నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేసిన వారి సర్వీసును 2019 నుంచే పరిగణించేలా సవరణ ఉత్తర్వులివ్వాలని ఆయన కోరారు. విద్యా శాఖ కమిషనర్‌కు పంపి ఆయన ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని అసిస్టెంట్ డైరెక్టరు మునీర్‌ఖాన్ తెలియచేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్ బాషా, శ్రీనివాసరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, అబ్దుల్‌సత్తార్, మల్లిఖార్జున, కొండారెడ్డి, ఏపీటీఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు నిరంతర కృషి ముఖ్యం

- జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్
- ఘనంగా కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల వార్షికోత్సవం


బహుమతులు సాధించిన విద్యార్థులతో అతిథులు


నృత్యం చేస్తున్న విద్యార్థులు

కడప ఎడ్యుకేషన్: ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిరంతరం కృషి చేయాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. కడప కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో స్టూడెంట్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎస్పీ అశోక్ కుమార్, వైవీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ లయన్ చిన్నపరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ గురువులు చెప్పిన మాటలను శ్రద్ధగా ఆలకించి విలువలతో కూడిన విద్య అభ్యసించాలన్నారు. తాను విద్యార్థి దశలో ఉన్నప్పుడు గురువుల మాటలను ప్రేరణగా తీసుకొని కష్టపడి చదివానన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో విజయం సాధించి, తర్వాత గ్రూప్ వన్ పరీక్షకు సన్నద్ధమై విజయం సాధించినట్లు తెలిపారు. తర్వాత డీఎస్పీగా.. అనంతరం కొంతకాలానికి ఎస్పీగా పదోన్నతి పొందడం జరిగిందన్నారు. వైవీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ మాట్లాడుతూ విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినట్లయితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చన్నారు. లయన్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులు వనరులను చక్కగా ఉపయోగించుకోవాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీంబాషా కళాశాల నివేదిక చదివి వినిపించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన వారికి జ్ఞాపిక, గోల్డ్ మెడల్, బహుమతులు అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.విజయలక్ష్మిదేవి, డాక్టర్ పి.గురువురెడ్డి, షేక్‌ఆయేషా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

కడప ఎడ్యుకేషన్: నేటి ఆధునిక సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంపీ.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కడప అక్కాయపల్లెలోని సాయిబాబా పాఠశాలలో శుక్రవారం స్కిల్ కార్నివల్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి విద్యార్థులలో సమయభావన, విలువలు పెంపొందించేట్లు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. విద్యార్థులందరూ అబ్దుల్ కలాం చెప్పినట్లుగా కలలు కని సాకారం చేసుకోనేందుకు కృషి చేయాలన్నారు. వైఎస్ చైర్మన్ సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి, హెడ్ మాస్టర్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోక్సో కేసు నమోదు చేయాలి


ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కడప వైఎస్ఆర్ సర్కిల్: బద్వేల్ పట్టణంలోని ఓ పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తించిన కంప్యూటర్ ఉపాధ్యాయుడు పెంచలయ్యపై కేసు నమోదు చేయాలని, పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి పేర్కొన్నారు. పట్టణంలోని ఏవీఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఈఓ ఆఫీసు కార్యాలయం ఏవో మునీర్ ఖాన్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్‌లో వరుసగా విద్యార్థినులపై లైంగిక దాడులు జరుగుతున్నా.. యాజమాన్యాలు కనీసం చర్యలు తీసుకోకుండా ప్రవర్తించడం దారుణమన్నారు. పెంచలయ్యపై పోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కడప నగర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు


మాట్లాడుతున్న సీఐ ఈదురుబాషా

కడప ఎడ్యుకేషన్: క్రమశిక్షణతో విద్యార్థులు తమ ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సీఐ ఈదురుబాషా సూచించారు. కడప ఊటకూరులోని రామిరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిషత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే సమాజంపై బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం పోక్సో యాక్టు, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్–100, రహదారి భద్రత, సోషల్ మీడియా, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

175 బస్తాల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత


పట్టుబడిన బియ్యంతో విజిలెన్స్ అధికారులు

చెన్నూరు(వల్లూరు) : మండలంలోని ఉప్పరపల్లి సమీపం గోపవరం నుంచి పొలాల్లోకి వెళ్లే దారిలో శుక్రవారం 175 బస్తాల అక్రమ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ జీ శ్రీనివాసరావు తెలిపారు. తరలించడానికి సిద్ధంగా వున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఉప్పరపల్లెకు చెందిన బ్రహ్మయ్య చుట్టు పక్కల గ్రామాల నుండి బియ్యాన్ని అక్రమంగా సేకరించి రవాణా చేయుటకు సిద్ధంగా ఉంచిట్లు గుర్తించామని తెలిపారు. ఈ తనిఖీలలో 8,575 కిలోల బరువు ఉన్న 175 బస్తాల రేషన్ బియ్యాన్ని వాహనంతోపాటు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాహనముతో పాటు వాటి విలువ సుమారుగా రూ 6,94,450 వుంటుందన్నారు. వాటిని కడప సీఎస్‌డీటీ పీఎంపీ మనోజ్‌కు అప్పగించినట్లు తెలిపారు. బ్రహ్మయ్యతోపాటు వెంకటసుబ్బయ్య అనే వ్యక్తిపై చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో 6ఏతోపాటు క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు శివన్న, కడప ఏవో బాలగంగాధరరెడ్డి, సీఎస్‌డీటీ మనోజ్, ఆర్ఐ కౌశిక్, సిబ్బంది పాల్గొన్నారు.

అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐగా బాధ్యతల స్వీకరణ

వల్లూరు (చెన్నూరు) : మండలంలోని అప్ గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సీఐగా కష్ణారెడ్డి బాధ్యతలు చేపట్టారు. మండలంలో పేకాట, గంజాయి, క్రికెట్ బెట్టింగ్, ఇసుక దందా, మట్కా, అక్రమ రేషన్ బియ్యం తదితర అక్రమ కార్యక్రమాలు చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎస్ఐగా విద్యాసాగర్

కమలాపురం : స్థానిక ఎస్ఐగా ఎ.విద్యాసాగర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొండాపురం ఎస్ఐగా పని చేస్తున్న ఆయన బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ప్రతాప్‌రెడ్డి కొండాపురం పీఎస్‌కు బదిలీ అయ్యారు. ఎస్ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అక్రమ ఇసుక, మట్టి తరలించడం, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతుంటే 91211 00532కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

బండలాగుడు పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న సుధాకర్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : సీతారామ లక్ష్మణ సమేత హనుమాన్ విగ్ర ప్రతిష్ఠ కార్యక్రమాల్లో శుక్రవారం నిర్వహించిన బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ బోర్డు మెంబర్ నిమ్మకాయల సుధాకర్ రెడ్డి ప్రాంభించారు. చౌటపల్లె గ్రామానికి చెందిన మార్తల చంద్ర ఓబుల్‌రెడ్డి ఎద్దులు మొదటి స్థానం, మైదుకూరుకు చెందిన కుర్ర వెంకటేష్ యాదవ్ ఎద్దులు రెండవ స్థానం, కల్లూరుకు చెందిన శివకృష్ణయాదవ్ ఎద్దులు మూడవ స్థానం, రంగసాయిపల్లెకు చెందిన మార్తల వెంకటసుబ్బారెడ్డి ఎద్దులు నాలుగవ స్థానం, బాలుగారిపల్లెకు చెందిన ఇందిరెడ్డి రమణారెడ్డి ఎద్దులు ఐదవ స్థానం, నంద్యాల జిల్లా గుంపవరమనుదిన్నెకు చెందిన కుందూరు రాంబూపాల్‌రెడ్డి ఎద్దులు ఆరవ స్థానం సాధించాయి. మొదటి బహుమతి రూ.లక్ష, రెండ రూ.80వేలు, మూడు రూ.60వేలు అందజేశారు.

ఎంఆర్‌పీ ధరకే విక్రయించాలి

కమలాపురం: యూరియా తదితర ఎరువులు ఎంఆర్‌పీ ధరకే విక్రయించాలని ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దుకాణాదారులు చట్టంకు లోబడే వ్యాపారం చేయాలన్నారు. స్టాక్ రిజిష్టర్, బిల్ బుక్, స్టాక్ బోర్డు తప్పనిసరిగా షాప్‌లో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే స్టాక్ రిజిష్టర్‌కు, ఎరువుల నిల్వలకు వ్యత్యాసం లేకుండా చూడాలన్నారు. పురుగు మందుల డీలర్లు ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన పురుగు మందులు మాత్రమే విక్రయించాలన్నారు. కార్యక్రమంలో సరస్వతి, శ్యాంబాబుపాల్గొన్నారు.

చట్టపరమైన అంశాలపై అవగాహన


మాట్లాడుతున్న జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్

కడప అర్బన్: కడప న్యాయ సేవా సదన్‌లో శుక్రవారం జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో శుక్ర వారం అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బెయిల్స్, అప్పీళ్లు, ష్యూరిటీలు, నగదు సర్యూటీలు, సాధికార కమిటీ, చట్టపరమైన సాయం, డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్స్, అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎమ్.శాంత, ఎం.వినయ్ కుమార్, ఎం.చంద్రకాంతమ్మ, పి.మనోహర్, ఎం.సౌజన్య, ఎన్.నీలకంఠేశ్వరరెడ్డి, షేక్ అక్బర్‌అలీ, ఏఎస్.రవితేజ, పి.ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని ఆపాలి

కడప ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థను కాపాడడానికి ప్రభుత్వం చొరవ చూపాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్‌బాబు కోరారు. శుక్రవారం సాయంత్రం కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డిని ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాలలుగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించి ప్రాథమిక విద్యారంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బ తీయడానికి ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో 60 పైబడి విద్యార్థులు ఉన్న పాఠశాలలను మోడల్ ప్రైమరీగా ఏర్పాటుచేసి ఐదు తరగతులకు ఐదుగురు టీచర్లను కేటాయిస్తామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారన్నారు. కొన్ని సందర్భాలలో తల్లిదండ్రులు కోరితే 45 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటుచేస్తామని తెలిపారన్నారు. ఎంతోమంది విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు సుజాతరాణి, జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సీవీ.రమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి, రూతుఆరోగ్య మేరి, చంద్రశేఖర్, కేదార్‌నాథ్, వెంకటరమణ, సుబ్బారావు చంద్రశేఖర్, పెంచలయ్య, శంకర్ రెడ్డి, ప్రకాష్ బాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి


విద్యార్థికి పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

కడప ఎడ్యుకేషన్: విద్యార్థి దశ నుంచే వారి ఉజ్వల భవిషత్తుకు బాటలు వేసుకోవాలని కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి సూచించారు. కడప నగరంలోని వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఆదిత్య కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి మాధవిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు తగ్గట్టుగా శ్రమించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. బెంగళూరు యోగా యూనివర్సిటీ చాన్స్‌లర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచన విధానం ఉన్నతంగా ఉంటే ఖచ్చితంగా అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. కరస్పాండెంట్ మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

ఉన్నత స్థానాలకు ఎదగాలి

కడప ఎడ్యుకేషన్: చిన్నారులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక గురుకుల విద్యాపీఠల్ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి మాధవీరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని చేరుకునేందుకు నిరంతరం కష్టపడాలన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు. కరస్పాండెంట్ ఎ.వెంకటేశ్వర్లు, వివీరకుమారి, పల్లవి, ఏఎల్ వివేకానంద, మునిచంద్ర, నరసింహులు, బాబా ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రాం సేవలు చిరస్మరణీయం


జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

కడప ఎడ్యుకేషన్: స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రాం సేవలు చిరస్మరణీయమని యోగివేమన విశ్వవిద్యాలయం కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకొని వైవీయూలో ఆయన చిత్రపటానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన జగ్జీవన్‌రాం అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. చిన్న వయసులోనే మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి సామాజిక న్యాయం కోసం కృషి చేశారన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ఆయన కృషి కీర్తించదగినదన్నారు. దళిత కుటుంబంలో పుట్టి, సంఘ సంస్కర్త, ఉప ప్రధాని, రక్షణ ఇతర శాఖల మంత్రిగా దేశానికి ఎన్నో ప్రయోజనాత్మక కార్యక్రమాలు చేపట్టిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కృష్ణారావు, నజీర్‌అహ్మద్, వైపీ. వెంకట సుబ్బయ్య, డా.పి.సరిత, డా.శ్రీనివాసగౌడ్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కడప రూరల్: స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో శనివారం డాక్టర్ బాబూ జగ్జీవన్‌రాం జయంతి నిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.సరస్వతి తెలిపారు. ఉదయం పది గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు హాజరు కావాలని కోరారు.

చేతనైన సాయం.. తీరుస్తుంది భారం



వయసు నిండినా.. కష్టపడే మనస్తత్వం గలవారికి కాసింత చేయూతనిస్తే ముందుకు సాగుతారు. అయితే ఈ రోజుల్లో ఆ మానవత్వం కనిపించడం లేదు. కళ్లెదుటే సంఘటన జరిగినా చూసీ చూడనట్లు వెళ్లిపోతున్నారు. కానీ ఓ వృద్ధుడు కర్బూజా కాయల బండి తోయలేక అవస్థ పడుతుంటే.. యువకుడు ఇలా స్పందించాడు. బండి ముందుకు తోసి ఆయనకు చేయూతనిచ్చాడు. –రఫీ, సాక్షి ఫొటోగ్రాఫర్